నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12


- ఆ పార్టీ నేతల మాయమాటలకు మోసపోవద్దు
- బీఆర్ఎస్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి
- మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- 'సౌభాగ్యలక్ష్మి'లో పేద మహిళలకు రూ.3 వేలు
- ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2

## కాంగ్రెస్‌ను నమ్మొద్దు



దేవరుప్పల: పెదతండాలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



గూడూరు: మట్టెవాడలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, చిత్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..

బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం
- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- బయ్యారం మండలంలో విస్తృత ప్రచారం

12



బయ్యారం: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

# ఢిల్లీ గులాంలకు సలాం కొడితే కష్టాలు తప్పవు

పేదల కష్టాలను దూరం చేసిన కేసీఆర్‌కు అండగా నిలవాలి

### ఓటుకు నోటు దొంగ, 420 రేవంత్‌రెడ్డిని నమ్మొద్దు

- మానుకోటను అభివృద్ధి చేసిన శంకర్‌నాయక్‌ను ఆశీర్వదించాలి
- వెయ్యి ఓట్ల మెజార్టీ ఇస్తే మట్టెవాడను దత్తత తీసుకుంటా..
- గూడూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతిరాథోడ్
- మా ఓట్లన్నీ కారు గుర్తుకేనని ఫ్లెక్సీని ప్రదర్శించిన బొద్దుగొండ గ్రామస్తులు

12

ఢిల్లీ గులాంలకు సలాం కొడితే భవిష్యత్‌లో కష్టాలు తప్పవని, అభివృద్ధి చేసిందెవరో ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం ఆమె బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి గూడూరు మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా తండాలు, గ్రామాల్లో ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. తమ ఓట్లన్నీ కారు గుర్తుకేనని బొద్దుగొండ గ్రామంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఫ్లెక్సీని ప్రదర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఇన్ని రోజులు ప్రజల కష్టసుఖాలను పట్టించుకోని ఢిల్లీ గులాంలు.., ఇప్పుడు ఎలక్షన్లు రాంగనే ఓట్లు అడుక్కునేందుకు గ్రామాల మీద పడ్డారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు పోయిన ఓ 420.. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఉండడం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, రూ.5 లక్షల కేసీఆర్ బీమా, రూ.400కే గ్యాస్ సిలిండర్, పేదింటి మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేలు, ఆసరా పింఛన్లు రూ.5వేలకు పెంచుతామన్నారు. మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

*- గూడూరు, నవంబర్ 16*

రెడ్యానాయక్‌కు నియోజకవర్గ ప్రజలే బలం.. బలగమని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. గురువారం ఆమె బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి కురవి మండలంలోని పలు తండాలు, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఊరూరా వారికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రెడ్యానాయక్‌కు రోడ్లనాయక్ అని మరోపేరు ఉందని, నియోజకవర్గంలో ఉన్నన్ని రోడ్లు మరెక్కడా లేవన్నారు. అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపిన రెడ్యానాయక్‌కు ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. 'మన తండాలో మన రాజ్యం' నినాదాన్ని గుర్తించిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని, ఓటుతో రుణం తీర్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ కావాలో.. రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకొనే బీఆర్ఎస్ కావాల్లో రైతులే తేల్చుకోవాలన్నారు.

*- కురవి, నవంబర్ 16*

# రెడ్యానాయక్ కాదు రోడ్ల నాయక్

ఇక్కడ ఉన్నన్ని రోడ్లు మరెక్కడా లేవు

నియోజకవర్గ ప్రజలే ఆయన బలం..బలగం

12

- రెడ్యానాయక్ నా తండ్రి అని చెప్పేందుకు గర్వపడుతున్నా..
- ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇవ్వాలి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే వృథా అవుతుంది..
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- బీఆర్ఎస్ గెలిస్తేనే సంక్షేమం నిలుస్తుంది
- డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్



కురవి: మొగిలిచర్లలో మాట్లాడుతున్న ఎంపీ కవిత, చిత్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్